కథ

# చిరుదివ్వె


సి.హెచ్. మాధురీ శ్రీనివాస్

''నువ్వు బాధపడకు అరూ! నిన్ను కట్టుకోనందుకు వాడు ఏడవాలి. నీ లాంటి గుణవంతురాలిని వదులుకోవడం వాడి దురదృష్టం'' అరుంధతిని ఓదార్చాను.

అరు మాత్రం వెక్కి వెక్కి ఏడుస్తోంది.

''శరత్ ఎందుకు యిలా చేశాడు! ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమిస్తున్నానన్న నన్ను కాదని ఎందుకు వెళ్లిపోయాడు!''

అరు ప్రశ్నలకు ఎవరివద్దా ప్రస్తుతం సమాధానాలు లేవు.



ఎప్పటికైనా శరత్ కనపడితే నిలదీసి అడగాలని, కాలర్‌పట్టుకుని బుద్ధి చెప్పాలని గట్టిగా నిశ్చయించుకున్నాను.

ఎవరు ఎంతగా చెప్పినా అరు మనసు ఇప్పుడప్పుడే కుదుటపడేలా లేదు. తెలిసిన వారు ఒక్కొక్కరు వచ్చి పలకరించి వెళుతున్నారు. పెద్ద వయస్సువారైతే దెప్పిపొడుపులతో యీసడించుకొంటున్నారు.

''ఆడపిల్లలను హద్దులలో వుంచాలమ్మా'' అని ఒకరంటే..

''మన యిళ్లల్లో ఎవరూ చేయని పని నీ కూతురు చేసింది'' మరొకరు వకాల్తా పలికారు.

''అయినా కులం, గోత్రం తెలుసుకోకుండా ముక్కుమొహం తెలియని కుర్రాణ్ణి యింటి అల్లుడుగా చేసుకుందామని తయారయ్యారు. అసలు ముందు మిమ్మల్ని అనాలి'' అంటూ అరూ తల్లితండ్రుల్ని మరింత ఆడిపోసుకుంది పక్కింటి మీనాక్షమ్మగారు.

''ముందు ఆ శరత్ కంటే కూడ వీరి దెప్పిపొడుపు మాటలు వారిని ఎక్కువగా కృంగదీస్తున్నాయి'' అనుకుంటూ

''కష్టాల్లో వున్న వారికి ఓదార్పు మాటలు కావాలి కాని, ఇలా నిష్ఠూరంగా మాట్లాడ్డం తప్పండి'' కోపంగా పైకి అనేశాను.

''ఇలాంటి వారి జట్టుపట్టే పిల్లలు యిలా తగలడ్తున్నారు'' వారి లోంచి ఒకామె మూతి తిప్పుకుంటూ అంది.

నా గుండెల్లో ముల్లు గుచ్చుకొన్నట్లయింది. అయినా వీరికేమి తెలుసు! మా స్నేహం గురించి పుండుమీద కారం చల్లడం తప్పు! అనుకుంటూ ఇంటికి బయల్దేరాను.

ఆలోచనలు ఒక్కసారి నన్ను చుట్టుముట్టాయి.

రఘురాంతో నా వివాహం అయి అయిదు సంవత్సరాలయింది. పెళ్ళయిన వెంటనే హైదరాబాదులో మకాం పెట్టాం. అరుంధతి వాళ్ళు మా ఎదురింట్లోనే వుంటున్నారు. అరు చాల వుషారైన అమ్మాయి. క్రొత్తలోనే అక్కా అంటూ పిలుస్తూ నాకు చాల దగ్గరయింది. మా యిద్దరి బంధం రోజురోజుకూ బలపడసాగింది. అన్ని విషయాలు నాతో హుషారుగా చెప్పేసేది. నా దగ్గర ఏ విషయం దాచేదికాదు. ఒక రోజు తను శరత్‌ను ఏ రకంగా ప్రేమించిందో చెప్పింది. బెస్ట్ ఆఫ్ లక్! మీ పెళ్ళెప్పుడు అని అడిగినప్పుడల్లా మొగ్గలా ముడుచుకుపోయేది. అప్పుడు మరి అందంగా కనిపించేది నాకు అరూ! ''మీ ప్రేమ సంగతి యింటిలో చెప్పేయ్! ఇంకెందుకు ఆలస్యం'' ఎక్కువ రోజులు దాచడం మంచిది కాదని సలహా యిచ్చాను.

నా మాటలను పాటిస్తూ యింట్లో చెప్పింది.

''అబ్బాయి బుద్ధిమంతుడంటోంది. పైగా మంచి వుద్యోగంలో కూడ వున్నాడట. వాళ్ళిద్దరు యిష్టపడుతున్నప్పుడు మనకూ అభ్యంతరమెందుకు'' అంటూ నేను అరు తరుపున మాట్లాడేను.

మరేం మాట్లాడకుండా వారి తల్లితండ్రులు వారి పెళ్ళికి అంగీకరించడం జరిగింది. అరుంధతి కళ్లల్లో మెరిసిన ఆనందం నాకిప్పటికీ గుర్తే. పాపం అరుంధతి ఎన్నో కలలుకంది. తను కాలేజి చదివే రోజుల్లోనే శరత్ చూడటం ఆమెను యిష్టపడటం జరిగింది. పరిచయాలు మరింత పెరిగి ఒకరికొకరు మరింత దగ్గరయ్యారు. ఈ రోజు ఆ బంధం పెళ్ళికి దారితీస్తుంది. అరూ చాల అదృష్టవంతురాలు అని మురిసిపోయా. రోజూ వారి మధ్య జరిగే చిలిపి సంఘటనలు కూడా నాకు చెపుతూ వుండేది. అప్పుడప్పుడు జరిగే చిన్న చిన్న గొడవలకు పరిష్కారాలడిగేది. బర్త్‌డేలకు, జనవరి ఫస్ట్‌కు గిఫ్ట్‌లు, గ్రీటింగులు యిచ్చుకోవడం నాకు సరదాగా అనిపించేది.

ఇదే విషయం రఘుతో అంటే ''నన్ను కూడ ప్రేమికుడుగానే వుండమంటావా! అయినా అది నా వల్లకాదు. మొగుడికి గుండెల నిండా ప్రేమ వుంటే సరిపోతుంది. కాని లవర్‌ను జేబునిండా కాష్, చేతిలో బైక్ చూడడానికి మంచి లుక్, అందం పొగడడానికి స్కిల్ వుండాలి. అని నాకు సాధ్యం కాదు'' అని నానెత్తి మీద మొట్టేవాడు.

''మీరు నన్ను ప్రేమించడం లేదా!'' అని నేనడిగిన ప్రశ్నకు ''నేను నీకు సేవకుణ్ణి. నీ అందానికి దాసుణ్ణి'' అంటూ కొంటెగా నా భుజం మీద చేయివేసి మృదువుగా నొక్కేవాడు రఘు. కంటికి రెప్పలా చూసుకుంటాడు రఘు. అంతకంటే నాకు కావాల్సింది ఏముంది. మాకు ఒక్కగాను ఒక్క బాబు. పేరు రుత్విక్. వాడికి ప్రస్తుతం 4 ఏళ్ళు. వాడికి అరుంధతి దగ్గర చేరిక. పిన్నీ! పిన్నీ అంటూ చుట్టూ తిరుగుతాడు.

శరత్, అరుంధతిల నిశ్చితార్థానికి ఏర్పాట్లు మొదలయ్యాయి. ఇంక రెండు రోజులు మాత్రమే టైముంది. కావలసిన షాపింగ్ చేస్తూ అరు నేను బిజీయైపోయాం. వద్దన్నా వినకుండా నాకు ఒక చీరకొంది. తన నిశ్చితార్థానికి ఆ చీరే కట్టుకోవాలని తన కోరిక తెలిపింది.

''సొంత అక్క చెల్లెళ్ల కూడా మీలావుండరు'' అంటూ మమ్మల్ని చూసిన వారంటూ వుంటే నాకు గర్వంగా వుండేది. పెళ్ళికి అరూకి బంగారు వస్తువు కొనాలని అనుకోవడం, రఘు చేత ఒప్పించుకోవడం కూడా జరిగింది.

నిశ్చితార్థం ఒక్క రోజు వుంది అనగా అరుంధతికి శరత్ నుండి ఫోను కాల్ వచ్చింది. ఆ సమయంలో నేను అక్కడే వుండటం జరిగింది.

''నన్ను మరిచిపో! సారీ! నేను నిన్ను పెళ్లి చేసుకోలేను. ఈ వూరు వదిలివెళ్ళిపోతున్నాను'' అంటూ మరోమాటకు అవకాశం లేకుండా ఫోను కట్ చేశాడు. అరూ ఏడుస్తూ ఈ విషయం నాకు చెప్పడం వల్ల తెలిసింది. మొదట్లో అరూ కూడా ఆ విషయం నమ్మలేకపోయింది.

ఒక గంటకు శరత్ తల్లితండ్రులు కూడా వీరికి ఫోను చేసి కొడుకు ఆచూకి అడగడంతో మా అనుమానం నిజమయి, శరత్ వేరొక చోటుకు వెళ్ళినట్లు, మోసం జరిగినట్లు అర్థమయింది. ఎంక్వయిరీ చేస్తే వుద్యోగానికి రాజీనామా యిచ్చి వెళ్ళాడని తెలుసు కొన్నాము. ఎక్కడికి వెళ్ళాడో కూడా వారెవరికి తెలి



**శరత్ అరూకు చేసిన మోసం నేను మరిచిపోలేకపోతున్నాను. వాడు నాకంటపడ్తే క్షమించేప్రసక్తి లేదు. అమ్మాయిలకు ఆశలు చూపించి మోసం చేసేవాళ్ళను వురిశిక్ష వేయాల్సిందే. చట్టాలు ఆ రకంగా రావాలి అనుకుంటూ వుండేదాన్ని. ప్రేమంటే ఆషామాషి అయిపోయింది అందరికి. ప్రతిరోజు నాలో నేనే ఆ ఆలోచనల్తో వాణ్ణి అసహ్యించుకొనేదాన్ని.**

యదట. ఈ ఆలోచనలతో యింటికి చేరాను.

రోజులు చూస్తుండగానే దొర్లిపోయాయి. మరి కొన్నాళ్ళకు అరుంధతిని కోరుకొన్న మరొక యువకుడు దొరకడం, అతను కూడ మంచి స్థితిలో వుండి మంచి కుటుంబానికి చెందిన వాడవడం, యిష్టం లేకున్నా తల్లిదండ్రుల కోరికపై వారిని కాదనలేక అరుంధతి పెళ్ళికి ఒప్పుకోవడం, వివాహం అవడం జరిగిపోయాయి. ఆ అబ్బాయి పేరు సురేష్. ఉద్యోగరీత్యా అతను అమెరికాకి వెళ్లడం, అరు అత్తవారింటికి వెళ్ళడం జరిగింది.

అరుంధతి అదృష్టమేమోకాని అత్తగారు, మామగారు ఆమెని ఏ మాత్రం కష్టపడనీయరట. వంట పని, యింటిపని అత్తగారే చూస్తారట. మామగారు కోడలిని కంప్యూటర్ కోర్సులో జాయిన్ చేసి, తనే స్వయంగా తీసుకొని వెళ్ళి, తీసుకొనివస్తారట. ఇక సురేష్ అయితే ప్రతిగంటకు ఫోనులో పలకరిస్తూ వుంటాడట. ఆ రకంగా అరూ! తిరిగి మామూలు మనిషి అయింది. వారి గొప్పతనం అటువంటిది. అప్పటివరకు నానా మాటలు అన్న యిరుగు పొరుగువారు యిప్పుడు అరుంధతిని నింగికెత్తుతూ పొగడ్తలతో ముంచేస్తున్నారు. ఏం చేసినా ఇలాంటి వాళ్లకే చెందుతుంది అని నాలో నేనే అనుకొన్నాను.

అరుంధతి శరత్‌ను పూర్తిగా మరచిపోయిందనే చెప్పవచ్చు. తన భర్తతో కలిసి అమెరికా వెళ్లిపోయింది. మరో రెండేళ్ళకాలం ముందుకి పరిగెత్తింది. శరత్ అరూకు చేసిన మోసం నేను మరిచిపోలేకపోతున్నాను. వాడు నాకంటపడ్తే క్షమించే ప్రసక్తిలేదు. అమ్మాయిలకు ఆశలు చూపించి మోసం చేసేవాళ్ళను వురిశిక్ష వేయాల్సిందే. చట్టాలు ఆ రకంగా రావాలి అనుకుంటూ వుండేదాన్ని. ప్రేమంటే ఆషామాషి అయిపోయింది అందరికి. ప్రతి రోజు నాలో నేనే ఆ ఆలోచనల్తో వాణ్ణి అసహ్యించుకొనేదాన్ని.

మేము కూడా వుద్యోగరీత్యా బదిలీ అయి మద్రాసులో మకాం పెట్టాం. ఓ ఫ్లాటు తీసుకొన్నాం. ఇల్లు బాగుందికాని, చుట్టు ప్రక్కల వారెవరు నాకు నచ్చలేదు. ఇదే విషయం మా వారితో అంటే...

''అసలు నచ్చడానికి నీవు వారితో మాట్లాడిందెప్పుడూ'' సామాన్లు సర్దుతూ అన్నాడు రఘు.

''ఏమిటి మాట్లాడేది వారడిగింది, వారి భాష నాకర్థమయితే కదా!'' ఒక చిరునవ్వునవ్వాను. ''నా భాష వారికర్థం కాదు'' ఆ మాటలుకి రఘు నవ్వి వూరుకొన్నాడు.

ఓ పనిమనిషిని పెట్టాను. మూగసైగలతోనే మీ యిద్దరి మధ్య సంభాషణలు జరిగేవి. అది చూసి రఘు ''దూరదర్శన్‌కి అప్లయిచేయి. మూగవార్తలకు ఏంకరింగ్ యిస్తాను'' అని నన్ను ఏడిపించేవాడు రోజు.

నెమ్మదిగా తమిళం వంట బడ్తోంది. రుత్విక్‌ను యింటికి దగ్గర్లో వున్న స్కూల్‌లోన్నే జాయిన్ చేశాం. ఆరునెలలు గడిచాయి. ఒకరోజు మరొక ఫ్లాటు నుంచి తెలుగు మాటలు వినిపించాయి.

ఎవరూ! అనే ఆసక్తిలో అతృతగా ఆ ఫ్లాట్ వైపుకు నడిచాను. రఘు రుత్విక్‌ను ఆడిస్తున్నాడు. ఆ రోజు ఆదివారం కావడంతో వారిద్దరు యింట్లోనే వున్నారు. ఆ ఫ్లాట్‌లో దిగిన తెలుగు వారెవరా అనే వుత్సకతో వారిఫ్లాట్‌కి వెళ్లి కాలింగ్ బెల్ నొక్కాను.

ఒక అందమైన అమ్మాయి నీలం రంగు చీరకట్టుకొని జడనిండ మల్లెపూలతో పావలా బిళ్ళంత బొట్టు, కళ్లకు కాటుక, నుదుటబొట్టుతో అచ్చు తెలిగింటి ఆడబొడుచుగా ప్రత్యక్షమయింది.

నన్ను చూస్తూనే ''ఎవరా!'' అన్నట్టుగా చూస్తోంది నా వైపు.

''నేను మీ ఎదురు ఫ్లాట్లోనే వుంటున్నా. మీ ఫ్లాట్ నుండి తెలుగు మాటలు వినిపించి ఆతృతగా వచ్చా, మేము తెలుగువారమే''.

అప్పుడు ఆమె సాదరంగా ''లోపలకి రండి'' అంది.

''మీరు ఏ ప్రాంతం నుండి వచ్చారు''

''మేము ముంబాయి నుండి వచ్చాం. మా వారికి యిక్కడకు ట్రాన్స్‌ఫర్ అయింది'' దారికి అడ్డంగా వున్న సామాన్లు తీస్తూ చెప్పింది'' ఆమె పేరు సరితట.

''మా వారు ఓ ప్రయివేటు కంపెనీలో మేనేజరు'' అడక్కుండానే చెప్పింది.

నేను మా వివరాలు అన్నీ చెప్పాను.

''మా వారు ఈరోజే జాయిన్ అవ్వాలని హడావిడిగా వెళ్ళిపోయారు. పరిచయం చేసేదాన్ని'' కాఫీ అందిస్తూ అంది సరిత.

''వాళ్ళ స్నేహితుడు 'ఋషి' నాకు సామాన్లు సర్దడంలో సహాయపడ్తున్నాడు'' అని తను చెప్తూండగానే అతను వచ్చాడు.

అతన్ని చూసి ఒక్కసారిగా ఆశ్చర్యపోయాను. అతనెవరో కాదు శరత్ స్నేహితుడే. నా రక్తం ఉడికిపోతోంది.


''నీవు ఋషివి కాదూ!''

''అవును నేను శరత్ స్నేహితుణ్ణే'' అన్నాడు నింపాదిగా.

ఋషిని నేను రెండుమూడుసార్లు శరత్‌తో చూసాను. ఒకసారి అరుంధతి శరత్‌లతో మా యింటికి కూడ వచ్చాడు.

శరత్ పేరు తలుచుకోగానే నరాలు తెగినట్లయ్యాయి. నిగ్రహించుకోలేకపోయాను. కోపంగా బయటికి దారితీసాను. సరితకు యివేమీ అర్థంగాక అమోమయంగా చూస్తోంది.

ఇంటికి చేరినా అరుంధతికి జరిగిన మోసం నన్ను వేధింపసాగింది. అరుంధతి ధైర్యవంతురాలు కాబట్టి అతణ్ణి మరచిపోగల్గింది. కాని ఎందరో ఆడవాళ్ళు యిలాంటి మగవాళ్ల చేతుల్లో పడి జీవితాలను నాశనం చేసుకొంటున్నారు. ఇంతలో ఋషిలోపలికి రావడం జరిగింది. ఇష్టం లేకపోయినా కూర్చోమని అన్నాను. నా దృష్టిలో ఋషికూడ దోషే అనిపించింది. వీడైనా శరత్‌కు బుద్ధి చెప్పి వుండవలసింది.






# యాడనున్నాడో... ఎక్కడున్నాడో!



బెంగాలీ రసగుల్లా బిపాషాబసు ఇప్పుడెక్కడున్నాదో ఎవ్వరికీ అర్థం కావడం లేదు. బాలీవుడ్‌లో సరైన అవకాశాలు లేకపోవడంతో పాటూ ప్రియుడు జాన్ అబ్రహాంతో సరిగా పొసగడం లేదీమెకు. 'సెక్సీయస్ట్ ఉమన్'గా ముద్రపడినా ఆమెకి సరైన అవకాశాలు లభించడంలేదు. అందుకే మానసిక ప్రశాంతత కోసం తల్లిదండ్రులతో గడుపుతోంది. అంతేకాదు రచ్చగెలిచి ఇంటగెలిచినట్టుగా బిపాసా ఇప్పుడు ఓ బెంగాలీ చిత్రంలో నటిస్తోంది. చాలా కాలం తర్వాత తన సొంతగడ్డపై షూటింగ్స్‌లో పాల్గొంటూ యమ బిజీగానే కాదు, రెట్టించిన ఉత్సాహంతో ఉంది.

"ముందు వీడిని నిలదీయాలి" అనిపించింది.

"నాకు తెలుసు అక్కా! మీ మనస్సులో పుట్టిన సంఘర్షణ"

"నేను చెప్పేది విన్న తర్వాత ఒక నిర్ణయానికి రండి" ప్రాధేయపడ్తూ అన్నాడు.

"ఏమిటి నీవు చెప్పేది. నేను వినేది. జరగవలసినది జరిగింది కదా!" ఉద్రేకంగా అన్నాను.

"శరత్ ఆ రోజే మీకు నిజం చెప్పి వుంటే ఈ రోజు మీరు ఈ రకంగా మాట్లాడే వారు కాదు" అది చేయకపోవడం వాడి తప్పు.

"ఈ రోజేనా నిజం మీకు చెప్పి తీరాలి. లేకపోతే వాణ్ణి జీవితాంతం అపార్థం చేసుకొంటారు. అది వాడికి శ్రేయస్కరం ఏ మాత్రం మంచి కాదు"

"అందుకే మీకు నిజం చెప్పాలని నిశ్చయించకొని వచ్చాను. ఓ పదినిమిషాలు నేను చెప్పేది వినగలరా!"

"చెప్పు వింటాను" నిర్లిప్తంగా అన్నాను. రఘు, రుత్విక్‌లు బయటికి వెళ్లారు.

ఋషి నెమ్మదిగా చెప్పడం ప్రారంభించాడు.

"అరుంధతిని నా స్నేహితుడు ప్రాణంగా ప్రేమించిన మాట యదార్థం. పెళ్ళి చేసుకోవాలనుకోవడం కూడ నిజం. అప్పుడే విధి వారితో ఆడుకొంది. నిశ్చితార్థం మరో రెండురోజులుండనగా వాడికి తీవ్రమైన జ్వరం వచ్చింది. హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లాను. అక్కడ భయంకరమైన నిజం డాక్టర్ నోటివెంట వినపడింది. మేము విహార యాత్రలకు గోవా వెళ్ళాం. అవి అరుంధతికి శరత్‌కు పరిచయం లేని రోజులు. యువక రక్తం వాడిచే ఒక తప్పు చేయించింది. ఆ ప్రతిఫలమే ఈ నిజం. ఇది తెలిసేసరికి నిశ్చితార్థం నిర్ణయం జరిగింది. వారి వివాహానికి ఈ భయంకర "ఎయిడ్స్" మహమ్మారి ఒక అడ్డయింది. అతని నిష్కల్మషమైన ప్రేమ దానిని జయించలేకపోతోంది. వాడుపడిన బాధంతా నాకు మాత్రమే తెలుసు. అరుంధతికి అన్యాయం చేయలేక, గుండె పగిలి వూరు వదిలి వెళ్ళిపోయాడు. వెళ్ళేముందు తన ప్రాణస్నేహితుడైన సురేష్‌కు జరిగిన విషయం చెప్పి, అరుంధతిని పెళ్ళి చేసుకోవడానికి అతణ్ణి వప్పించగలిగాడు. సురేష్ కూడ తన స్నేహితునికిచ్చిన మాటపై నిలబడి అరుంధతని పెళ్లి చేసుకొన్నాడు. అతని తల్లి తండ్రులచే కూడ వప్పింప చేసాడు. అరుంధతి ఎక్కడున్నా ఆమె సుఖమే కోరుకొన్నాడు. ఇది అరుంధతికి తెలియకూడదనుకొని నాదగ్గర మాట తీసుకున్నాడు జరిగిన విషయం అది"

నాకు తెలియకుండానే కళ్ళవెంట నీళ్లు జారాయి.

"మరి ఇప్పుడు శరత్ ఎక్కడ వున్నాడు!"

"తన జాబ్ మానేసి ముంబాయిలో ఒక ఫ్యాక్టరీలో జాయిన్ అయ్యాడు."

తిరిగి యిక్కడకు బదిలీ అయ్యాడు. నీవు చూసింది వాడి భార్యనే" లేచి వెళడానికి సిద్దపడ్తూ అన్నాడు. ఈసారి మరింత షాక్ అయ్యాను.

"మళ్ళీ పెళ్లెందుకు చేసుకొన్నాడుట. ఈ అమ్మాయికి దగా ఎందుకు చేసినట్లు ఇదీ అన్యాయమే కదా"

"అసలు అరుంధతిని పోగొట్టుకున్నాక వివాహం చేసుకొనే వుద్దేశ్యమే వానికి లేదు".

"మరెందుకు చేసుకొన్నాడు" నిర్ద్వంద్వంగా అడిగాను.

"ఈ సరిత మా క్లాస్‌మేట్. తల్లిదండ్రుల అమాయకత్వం వల్ల ముందుగా ఆమె వివాహం ఒక ఎయిడ్స్ రోగితో జరిగింది ఆమె భర్త కూడా ఆ నిజం ఆమెకు చెప్పలేదు. ఆ వ్యాధి ఆమెకు అప్పచెప్పి అతను ఈ లోకం వదిలి వెళ్లిపోయాడు. కనీసం ఒక సంవత్సరం కూడ ఆమె సుఖపడలేదు. సరిత ఒంటరిదయింది. ఎవరు చేరదీయలేదు. పుట్టింటికెళ్ళడానికి ఆమె మనసు వప్పుకోలేదు. భయంకర రోగంతో చనిపోవాలనుకుని కూడా నిర్ణయించుకొంది. ఆ సమయంలోనే శరత్ ఆమెను ఆదరించి చోటు కల్పించాడు. ఆమెను పెళ్లిచేసుకొని జీవితం మీద ఆశ కల్పించాడు. ఈ రోజు వారిద్దరు ఒకరికొకరు అండగా వుంటూ ధైర్యంతో వివాహ జీవితం సాగిస్తున్నారు"

నిజంగా నా గుండె మంచులా కరిగిపోయింది. నన్ను నేనే నిందించుకొన్నాను.

"నన్ను క్షమించు. నీ స్నేహితుని మంచితనం తెలుసుకోక తప్పుగా వూహించుకొన్నాను. శరత్ లాంటి వారు, ఆ ఆలోచన గల వారెంత మంది వుంటారు. తను తెలియక చేసిన తప్పుకు అరుంధతిని బలికాకుండా చేశాడు. ఆమె ముందు తను దోషియై ఒక యోగ్యుని చేతిలో వుంచాడు. ఎయిడ్స్‌తో మరణించబోయే మరో అమ్మాయికి దోవచూపాడు. మరో జన్మలోనైనా వారిద్దరిని కలపాలి ఆ భగవంతుడు"

"థాంక్స్! అక్కా నీవు శరత్‌ను అర్థంచేసుకొన్నావు అంతే చాలు"

"నీవు ఇప్పుటికైనా వాడి మంచి మనసును తెలుసుకొన్నావు" కళ్ళుతుడుచుకుంటూ వెళ్ళిపోయాడు ఋషి.

"ఎప్పుడు సాయంత్రం అవుతుందా! శరత్‌ను ఎప్పుడు కలుస్తానా" అని గడియారం వంకే ఎదరుచూస్తూ కూర్చున్నా. గడియారంలో ముల్లు వేగంగా తిరగడం లేదనిపిస్తోంది. కళ్ళల్లో సుడులు మాత్రం వడివడిగా తిరుగుతున్నాయి. శరత్ కోసం నిరీక్షిస్తున్నాయి చూపులు తదేకంగా "సరిత చీకటి బతుకులో శరత్ ఒక చిరుదివ్వె".

★